**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 9 ఏప్రిల్ , 2023.**

## రెగ్యులరైజ్ చేసిన నిషిద్ధ భూముల వివరాలను బహిరంగపరచాలి

**– సిపిఐ(ఎం)**

రాష్ట్ర ప్రభుత్వం అక్రమార్కుల భూములను క్రమబద్ధీకరించడానికే 2 లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా 22 (ఏ) నుండి తప్పించిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ భూముల వివరాలను తక్షణమే బహిరంగపరచాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

స్వాతంత్ర్యానంతరం భూముల సర్వే (ఆర్ఎస్ఆర్) చేసిన సందర్భంగా తమ బతుకుతెరువు కోసం కొంతమంది పేద రైతులు వలస వెళ్ళడం లేదా సర్వే చేసిన సందర్భంగా అందుబాటులో లేకపోవడంతో అటువంటి భూములను ప్రభుత్వ భూములతో సమానంగా నిషిద్ధ భూములని చుక్కలు పెట్టారు. ఈ భూములు అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు చేయడానికి లేదని నిషేధించారు. ఈ నిషిద్ధ భూములలో నిజమైన హక్కుదారులు 25 లక్షల వరకు ఉంటారని గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించింది. ఈ భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని 22 (ఏ) ను ఎత్తివేయాలని కొంతమంది రైతులు హైకోర్టుకు వెళ్ళారు. కోర్టు 2014లో అర్హుల భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని, 22 (ఏ)ను ఎత్తివేయాలని ఆదేశించింది. కానీ నేటికీ హైకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయలేదు. రాష్ట్రంలో భూముల విలువ పెరిగిన తరువాత అనేక మంది రాజకీయ పలుకుబడి కలిగినవారు, భూకబ్జాకారులు పేదలకు చెందిన భూములను ఆక్రమించుకున్నారు. వీటిలో చుక్కల భూములు కూడా ఉండడం వల్ల ఈ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని మంత్రులు, పలుకుబడి కలిగిన వారు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో 2 లక్షల ఎకరాలను 22 (ఏ)నుండి తొలగించినట్లు విదితమవుతున్నది. తరతరాలుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు మాత్రం నిషేధం ఎత్తివేయలేదు. పైగా అక్రమార్కులకు మాత్రం నిషేధం ఎత్తివేయడం గర్హనీయం. మరోవైపు పేదల భూములను రెగ్యులరైజ్ చేయడానికి లక్షల రూపాయిలు వసూలు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాము.

తరతరాలుగా సాగులో ఉన్నటువంటి సన్న, చిన్నకారు రైతుల భూములను రెగ్యులరైజ్ చేయాలి. అనర్హులకు రెగ్యులరైజ్ చేసిన భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు చేసి సన్న,చిన్నకారు రైతుల చుక్కల భూములను నిషేధ జాబితా నుండి తొలగించాలని కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి